# భారత్-శ్రీ లంక జాలరుల విషయము

మార్చ్ 13, 2014

భారత ప్రభుత్వము భారతీయ జాలర్ల భద్రత, రక్షణ మరియు శ్రేయస్సు కు అత్యధిక ప్రధాన్యత ఇస్తుంది. శ్రీ లంక జలాలలో చేపలు పడుతున్నారన్న ఆరోపణల పై శ్రీ లంక అధికారులు పట్టుకున్న భారత జాలర్ల విడుదల కై ప్రభుత్వము చాలా ప్రయత్నము చేసింది. అదే విధముగా, భారత జలాలలో చేపలు పడుతున్నందుకు శ్రీ లంక జాలర్లు కూడా పట్టు బడ్డారు.

జాలర్ల విషయమై, మానవతా దృక్పధముతో మరియు వారి జీవనాధార అంశమును దృష్టి లో పెట్టుకొని, అంతర్జాతీయ మారీటైమ్ సరిహద్దు రేఖా దాటుతున్న నిజమైన భారతీయ మరియు శ్రీ లంక జాలర్ల సమస్యను తీర్చేందుకు లౌకికమైన మార్గములను అమలు పరచాలని అంగీకరించి 20 అక్టోబర్ 2008 న శ్రీ లంక ప్రభుత్వము తో కలిసి భారత ప్రభుత్వము సంయుక్త ప్రకటన చేసింది. ఇంకా , జనవరి 2012 లో జరిగిన ఫిషెరీస్ పై జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశము లో ఇరు పక్షాలు జాలర్ల సంఘాలతో సమావేశమవ్వాలని అంగీకరించాయి. ఆ ప్రకారముగా , 27 జనవరి 2014 న చెన్నై లో జరిగిన మొదటి రౌండ్ సమావేశము లో భారత్ మరియు శ్రీ లంక కు చెందిన జాలర్ల సంఘాలు పాల్గొన్నాయి. కొలంబొ లో తదుపరి రౌండ్ సమావేశము ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

జాలర్ల సంఘాల తరువాయి చర్చలకు ముందస్తు కరుణ గల చర్యగా , కస్టడీ లో వున్న జాలర్లను మరియు వారి పడవలను విడుదల చేయాలని భారత ప్రభుత్వము మరియు శ్రీ లంక ప్రభుత్వము అంగీకారమునకు వచ్చాయి. రెండు వైపులా నుంచి విడుదల ప్రక్రియ 12 మార్చ్ నుండే మొదలయింది.

న్యూ ఢిల్లీ

మార్చ్ 13, 2014